కథ

# ఉల్లిపాయ దొంగ



రస్విత

ఒక అబ్బాయిని ఉల్లిపాయలు దొంగలిస్తుంటే ఊళ్ళో వాళ్ళు పట్టుకున్నారు. న్యాయమూర్తి దగ్గరకు తీసుకుని వెళ్ళారు.

న్యాయమూర్తి ఆ అబ్బాయిని మూడు శిక్షలలో ఒకటి ఎంపిక చేసుకోమన్నాడు – ఒకటే సారి దొంగలించిన ఉల్లిప్పాయలన్నీ తినడమా; వంద కొరడా దెబ్బలు భరించడమా, జురుమానా చెల్లించడమా?



ఆ అబ్బాయి వెంటనే ఎక్కువ తక్కువ ఆలోచించ కుండా ఉల్లిపాయలు తినేస్తాను అన్నాడు.

ఉల్లిపాయలు తినడం మొదలుపెట్టాడు. కాని అది అనుకున్నంత సులువైన పని కాదు. ఒక్కటి కూడా పూర్తిగా తినకుండానే కళ్ళల్లోంచి, ముక్కులోంచి నీళ్ళు కారడం మొదలైంది. ఐనా మొండి గా ఇంకో రెండు తిన్నాడు, కాని ఇక వీలు కాలేదు.



సరే ఇది కాదు, కొరడా దెబ్బలే తింటాను అని న్యాయమూర్తికి చెప్పాడు. సైనికులు కొరడాతో కొట్టడం మొదలు పెట్టారు. కొరడా దేబ్బాలంటే మాటలా? నొప్పి తట్టుకోలేక పోయాడు.

బాబోయి! బాబోయి! జరిమానా కట్టేస్తాను, ఆపండి! అని ఏడుపు మొదలెట్టాడు.

ఏడుస్తూనే జరిమానా చెల్లించాడు.

ఇప్పుడు ఆ అబ్బాయికి బాగా అర్థం అయ్యింది. ఏదైనా తప్పు పని చేస్తే అది మనల్ని ముప్పు తిప్పలు పెడుతుందని. ఆ తరువాత ఆ అబ్బాయి ఎప్పుడు దొంగతనం కాని, వేరే తప్పుడు పనులు కాని చేయలేదు.

కొంత మంది ఈ కథలో ఇంకో నీతి కూడా చెప్తారు. మనం ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు బాగా ఆలోచించి, ప్రత్యామ్నాలు పరిశీలించాలి. అప్పుడే నిర్ణయం తీసుకోవాలి.

***

# రైతే రాజన్న, నీవే దిక్కు అన్న.. సహజ ఎరువులనే, వాడన్న!

## ఎం. వీర వెంకటరెడ్డి



భారతదేశము వ్యవసాయంపై ఆధారపడే దేశం. అందువల్ల, రైతు లేని భూమి, రాజ్యం..ఎడారిల కనిపిస్తుంది.. రైతు కష్టపడి పండిస్తేనే మనకి పిడికెడు మెతుకులు. అటువంటి రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అందుకే రైతును దీన జన బాంధవుడు అని అంటారు.

రైతులు సహజ ఎరువులు వాడేటట్లు చేయాల్సిన బాధ్యత ... మన భావి భారత యువత, మేధావులపై ఉంది.

తొలకరి చినుకులు పడకముందే, రైతు ఇంటి ముంగిట చేర్చిన, ఆవు గేదెల పేడను ఎరువు గా మార్చి,పొలంలోకి చేర్చుతాడు. ఎరువును,పొలం అంతా చిమ్మి, ఆ తరువాత ... ఏరువాక సాగాలిరా అంటూ...సాలు, ఇరవాలు అంటూ ..దుక్కి దున్ను తాడు. కానీ, ప్రస్తుతము ఇలా జరగడం లేదు. సహజ లేదా సేంద్రియ ఎరువులు కన్న... రసాయనిక ఎరువులే ఎక్కువగావాడుతున్నారు. అధిక ధనార్జన కోసం ...రైతులు తమ ఆలోచన సరళిని మార్చుకున్నారు.

దీనివలన మానవుని ఆరోగ్యానికి,హాని జరుగుతోంది.

కావున,"ఆవు పేడ లాంటి సహజ ఎరువు వాడడం మంచిదని" భావించాలి. ప్రతి ఒక్క రైతు ఆ దిశగా పయనించాలి

తొలకరి వర్షము పడిన తర్వాత,.. మృగశిరలో నారు పోసి మొలకలు వచ్చిన తర్వాత నీరు పెట్టి,... పచ్చని పైరులో ఏమైనా తెగుళ్లు వచ్చినప్పుడు పురుగుమందు పిచికారి చేస్తాడు. ఇంతవరకు బాగానే ఉంది. ఆరుద్ర లో నాటు వేసిన తర్వాత కలుపు తీస్తారు. పంట దిగుబడి కోసం ఎక్కువ బస్తాలు పండాలి... అనే ఆలోచనతో రైతులు

సేంద్రియ రసాయనిక ఎరువులు కొనుగోలు చేసి, యూరియాను బాగా ఉపయోగిస్తున్నారు అనేక దఫాలుగా యూరియా యువ రైతులు వేయడం వల్ల భూసారం దెబ్బతిని, మరోసారి పంట వేసినప్పుడు దిగుబడి తగ్గుతుంది. రైతులకు తీరని నష్టం కలుగుతుంది.



ఆశ్వీజ మాసంలో కలుపు తీసిన తర్వాత, రైతులు అనేక దఫాలుగా రసాయనికేరువులు ఉపయోగించడం వల్ల, పంట ఏపుగా పెరిగి, తుఫానులు వచ్చినప్పుడు, ఎక్కువ గాలివీచడం వల్ల భూమి మీద చాపవలే అంటుకొని వాలిపోతుంది . గింజలన్నీ రాలి నేలపాలై రైతుకు దిగుబడి తగ్గుతోంది మరియు దీనినే,. (ఎండకు, కొమిరి పోవడం గింజలు నేలకు అంటుకొని పోవడం అంటారు.) కావున సేంద్రియ ఎరువులను తగ్గించాలి

సేంద్రియ రసాయనికి ఎరువులు వేసిన కొంతకాలానికి దోమ కాటుకు గురై... పై మందులు అనేకమార్లు పిచి కారి చేయవలసి వస్తుంది. ఆ తరువాత మందులతో వచ్చే బియ్యం మానవునికి, హానికరంగా తయారవుతుంది. రైతులు ఇబ్బడి ముబ్బడిగా ఖర్చుపెట్టి పండించిన ధాన్యం వల్ల ఆరోగ్యానికి జరిగే, నష్టం అంతా అంతా కాదు. రైతు కళ్ళు తెరవాల్సిన పరిస్థితి.

పైరు పై, దోమ కాట్లు అనేక తెగుళ్లు... వాటిపై రసాయనిక ఎరువులు వాడడం వలన వచ్చిన సైడ్ ఎఫెక్టులు.. మరియు పాలిష్ చేసిన బియ్యం వల్ల వచ్చే అనర్థాలు.. షుగర్ మరియు పాండు రోగం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్నం. ఇదే గుండెజబ్బుకు నాంది పలుకుతుంది... ఇది జగమెరిగిన సత్యం.

పురుగుమందులు రసాయనిక మందులు రైతన్న వాడకుండా చూడాలి.... ప్రతి ఒక్క భారతీయ యువకుని పైన ఉంది.. లేకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుంది.

రైతులు పండించిన ధాన్యం ఇంటికి చేరే లోపు వచ్చే అనర్థాలు ఎన్నో.... తెలుసుకోవాల్సిన పరిస్థితి... బాధ్యత, మన అందరి పైన ఉంది. సహజ ఎరువులు తక్కువ పెట్టుబడి కి . సోపానాలు మరియు మానవుని సంపూర్ణ ఆరోగ్యం కు, ఉపయోగకరం.

రైతులు పండించిన పంటకు, గిట్టుబాటు ధర కల్పించాలి... అది ప్రభుత్వాలపైన ఆధారపడి ఉంది. అప్పుడు అన్న రైతు ఆలోచనలో మార్పు వస్తుందేమో!

ధాన్యం రేటు పెంచితే రైతు రసాయనికి ఎరువులు తగ్గించే అవకాశం ఉంది.. ఇది యదార్థం.

రసాయనికి ఎరువులు వాడకం తగ్గించాలని ఒక రైతుబిడ్డగా కోరుతూ....(ఆరోగ్యమే మహాభాగ్యంగా భావిస్తూ,...

***